జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
గురువారం, 25, జులై 2024 | 10 పేజీలు

## తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



3లో..

# రాజకీయ వైరంతో కాళేశ్వరంపై కుట్రలు





**పంపింగ్ ప్రారంభం కాకపోవడంతో రైతులకు ఇబ్బందులు కేటీఆర్**

**కరీంనగర్‌లోని ఎల్ఎండీ రిజర్వాయర్‌ను సందర్శించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల బృందం**

2లో..

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: తెలంగాణలో వ్యవసాయ రంగాన్ని ప్రభావితం చేస్తున్న సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. నీటి నిర్వహణ, కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్ పలు విమర్శలు చేశారు. ఏటా వృథాగా పోతున్న వందల టీఎంసీల నీటిని సద్వినియోగం చేసుకునేందుకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రపంచంలోనే అతిపెద్ద బహుళ-దశల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్, ఈ ప్రాజెక్ట్ కారణంగా, తెలంగాణ అతి పెద్ద ధాన్యాగారంగా మారింది. పంజాబ్, హర్యానాల నీటి సమృద్ధికి పోటీగా వ్యవసాయ విస్తరణ సాధించబడింది.

## ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీకర్ష

ముత్తారం, జూలై 25: (ప్రజా జ్యోతి) జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలం లక్కారం గ్రామాలలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పోతారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను ,పాఠశాలలోని టాయిలెట్లు, భోజన శాల, కిచెన్ ఏరియా ను కలెక్టర్ పరిశీలించారు.



6లో..

## కార్గిల్ విజయ్ దివస్ ను పురస్కరించుకొని బీజేవైఎం జిల్లా శాఖ ఆధ్వర్యంలో భారీ కాగడాల ప్రదర్శన

**భారత సైనికుల వీరోచిత పోరాట పరాక్రమానికి ప్రతీక కార్గిల్ వార్...**
**పాకిస్తాన్ కు భారత ఆర్మీ శక్తి రుచి చూపిన కార్గిల్ ....**
**కార్గిల్ సైనికుల పోరాట స్ఫూర్తి నేటికీ చిరస్మరణీయం...**
**కాగడాల ప్రదర్శన సందర్భంగా బిజెపి , బీజేవైఎం నేతలు గంగాడి కృష్ణారెడ్డి, ఓరుగంటి చంద్రశేఖర్, దురుశెట్టి సంపత్ ల వ్యాఖ్యలు...**




**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** కార్గిల్ విజయ్ దివస్ ను పురస్కరించుకొని భారతీయ జనతా యువ మోర్చా జిల్లా అధ్యక్షులు దురుశెట్టి సంపత్ ఆధ్వర్యంలో కార్గిల్ అమరవీరులకు నివాళులు అర్పిస్తూ కరీంనగర్ కోర్టు చౌరస్తా నుండి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వరకు కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి చంద్రశేఖర్ , జిల్లా అధ్యక్షుడు దుర్శేటి సంపత్ లు మాట్లాడుతూ కార్గిల్ యుద్ధంలో వీరోచితంగా పోరాడి, వీర మరణం పొందిన అమర జవానులకు కరీంనగర్ బిజెపి బిజెవైఎం పక్షాన ఘన నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. దేశ సరిహద్దుల్లో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ తమ ప్రాణాలను పణంగా పెట్టి శత్రుల కుట్రలను తిప్పికొడుతూ దేశ ప్రజలకు రక్షణగా నిలుస్తున్న సైనికుల సేవలు అసామాన్యమని, వెలకట్టలేనివన్నారు. ముఖ్యంగా కేంద్ర పాలిత ప్రాంతం లడఖ్ కు ఉమ్మడి రాజధాని అయిన కార్గిల్ ద్వారా 1999లో పాకిస్తాన్ సైనికులు భారత భూభాగంలో అడుగుపెట్టారని , దొడ్డి దారిన భారత భూభాగాన్ని ఆక్రమించుకోవాలని ప్రయత్నించిన పాక్ సైనికులకు భారత ఆర్మీ తమ పరాక్రమాన్ని రుచి చూపించిందన్నారు.ఆపరేషన్ విజయ్ తో కార్గిల్ నుండి పాకిస్తాన్ చొరబాటుదారులపై భారత్ ఆర్మీ యుద్ధభేరి మోగించి దయాది సైనికుల పై విరుచుకపడి తరిమి కొట్టిందన్నారు. భారత సైనికుల వీరోచిత పోరాట పరాక్రమానికి ప్రత్యేకగా కార్గిల్ వార్ నిలుస్తుందని, కార్గిల్ సైనికుల పోరాట స్ఫూర్తి నేటికి చిరస్మరణీయమన్నారు. ఆనాటి కార్గిల్ యుద్ధం జులై 26న ముగిసిందని , అందుకే కార్గిల్ విజయ్ దినోత్సవం ను ప్రతి ఏటా జూలై 26న భారతీయులు ఎంతో ఘనంగాజరుపుకుంటున్నారన్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , మాడ వెంకటరెడ్డి , యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శి యువ క్రాంతి, కటకం లోకేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవల్లి శశిధర్ రెడ్డి, శ్రీరాముల శ్రీకాంత్ ,ఉపాధ్యక్షులు గుండారం సంపత్ ,ఈసపెల్లి మహేష్, సోషల్ మీడియా పార్లమెంటు కన్వీనర్ ఉప్పరపల్లి శ్రీనివాస్, దేవరకొండ అజయ్ ,మహేష్ ,తిప్పర్తి నికేష్, శివారెడ్డి, కార్యదర్శులు అనిల్ బొడ్డు అశోక్ ,పొన్నల రాము ,మహేష్, మాచర్ల శశి ,అరవింద్, ప్రవీణ్ శ్రీకాంత్ ,నాయక్ ,సాయినాథ్, చందు ,రమన్ ,భరత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి, నాణ్యమైన విద్యను అందించాలి

**విద్యార్థులకు బోధిస్తున్న అంశాల పై ఆరా**
**పాటశాలలోని వంటశాల, స్టోర్ సందర్శన**
**కస్సుర్బా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**
**జగిత్యాల ప్రతినిధి : జులై 25 ( ప్రజాజ్యోతి ) :**





సారంగాపూర్ మండలంలోని కస్తూర్బా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, నాణ్యమైన విద్యా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. ఈ సందర్భగా 8,9, 10,తరగతుల విద్యార్థులకు ఇంగ్లీషు , బైలజీ, భౌతిక శాస్త్రం. విద్యార్థులకు గణితం, సబ్జెక్ట్ ల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రధానోపాధ్యాయురాలిని ఆదేశించారు. ఇప్పటినుండి 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలని 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇప్పటినుండి పదవ తరగతి సిలబస్ పై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులను అడిగి పాటలు సరిగ్గా చెబుతున్నారు లేదా అని తెలుసుకున్నారు. ఈసారి ఇంటర్మీడియట్ విద్యార్థులు జిల్లాలో ఉత్తీర్ణత శాతం పెరగాలని సూచించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, తయారీ విధానమును స్టోర్ రూమ్ లను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనము మెనూ ప్రకారం అందించాలని పేర్కొన్నారు. శుభ్రమైన తాగునీరు కూడా అందించాలని తెలిపారు. పాటశాల ఆవరణలోని , పరిసరాలను స్వయంగా పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచే విధంగా తగు చర్యలు తీసుకోనీ, చేయాలని తెలిపారు. పాఠశాలలోని ఉపాధ్యాయురాల, ఉపాధ్యాయుల వివరాలు అడిగి తెలుసుకుని హాజరు పట్టిక మరియు సాధారణ సెలవు రిజిస్టర్ లను పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో, ఆర్డిఓ మధు సుదన్, సంబంధిత జిల్లా అధికారులు, ప్రధానోపాధ్యాయురాలు , ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణాన్ని అడ్డుకున్న వ్యక్తులపై కేసు నమోదు

**ప్రజా జ్యోతి ఎల్లారెడ్డిపేట జులై 25**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలోని ఓ వ్యక్తి ఇంటి నిర్మాణం చేపడుతుండగా సద్ది మద్దుల సంఘానికి చెందిన కొందరు వ్యక్తులు అడ్డుకోవడంతో వారి పైన కేసు నమోదు చేశారని ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. మండల కేంద్రానికి చెందిన శ్రీ రామోజీ ప్రేమల సత్యనారాయణ అనే దంపతులకు సద్ది మద్దుల చర్చ మండలి పక్కన పక్కన 1996లో 37/%ఎ% సర్వే నెంబర్లు 84 గజాల స్థలం కొనుక్కున్నాడు. మళ్లీ 2020 ల 37/%ఎ% సర్వే నెంబర్లు 87 గజాల స్థలాన్ని కొనుక్కున్నారు.ఎందుకు స్థానిక గ్రామపంచాయతీలో ఇంటి నిర్మాణంకై పర్మిషన్తీసుకున్నారు. సోమవారం రోజు ఇంటి నిర్మాణానికి బోరు వేస్తుండగా సద్ది మధ్య సంఘానికి చెందిన కొంతమంది వ్యక్తులు బోర్ వేసే వాహనాన్ని అడ్డుకోగా నిర్మాణం ఎలా చేపడతామంటూ నోటికొచ్చిన బూతులు తిడుతూ సత్యనారాయణ అతని కుమారుడు శివ లపై దాడికి ప్రయత్నం చేశారు. వెంటనే అతని కుమారుడు 100 కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇరువురిని నచ్చజెప్పే ప్రయత్నం చేయగా సద్ది మధ్య సభ్యులు పోలీసులపై దురుసుగా ప్రవర్తించడమే కాకుండా ఏం చేసుకుంటారో చేసుకోకు అంటూ పోలీసులను బెదిరింపులకు గురి చేశారు. వెంటనే బాధితులు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కు ఫిర్యాదు చేయగా స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ కు సమాచారం అందించి బెదిరింపులకు పాల్పడ్డ వ్యక్తులపై కేసు నమోదు చేయాలని ఆదేశించడంతో బాధితుని ఫిర్యాదు మేరకు సదిమద్దుల సంఘానికి చెందిన కొందరు వ్యక్తులపై సెక్షన్ 329, 292, 351, 190 బి ఎన్ ఎస్ చట్ట ప్రకారము 9 మందితో పాటు మరికొంత మందిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. పోలీసులు నాకు న్యాయం జరిపించి నా ఇల్లు నిర్మాణానికి సహకరించాలని బాధిత దంపతులు వేడుకున్నారు.



### తప్పుడు ధ్రువ పత్రాలు సృష్టించి భూమిని ఆక్రమించిన

## ఘటనలో ముగ్గురి నిందితుల అరెస్ట్

**ప్రజాజ్యోతి కరీంనగర్ క్రైమ్:** కరీంనగర్ విద్యారణ్యపురికి చెందిన మూల ప్రభాకర్ రెడ్డి(66) , అతని అనుచరులైన, వల్లంపహాడ్ కి చెందిన జోముకుంట మల్లయ్య(64), తీగలగుట్టపల్లికి చెందిన పెరుకరి శ్రీనివాస్(54) లను అరెస్ట్ చేసి కోర్ట్ లో హాజరు పరిచిన కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఏ. ప్రదీప్ కుమార్. కరీంనగర్ హౌసింగ్ బోర్డు కాలనీ కి చెందిన చెడె రాధిక కు, తన తల్లి భూపతి రాజమణి కొనుగోలు చేసిన కరీంనగర్ లోని వల్లంపహాడ్ గ్రామ శివారులో సర్వే నెంబర్ 145 లో 200 గజాల ఇంటి స్థలాన్ని బహుమతిగా తన కూతురైన రాధిక పేరిట 2013 వ సంవత్సరంలో రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చినారు. అట్టి స్థలంలో రాధిక ఇంటి నిర్మాణం చేయదలచి వెళ్లి చూడగా అప్పటికే తమ ఇంటి స్థలంతో పాటు దాదాపు ఇంకా 30 గుంటల స్థలం చుట్టు ప్రహరీ గోడతో పాటు ఒక రూమ్ సైతం నిర్మించబడి ఉందని బాధితురాలు తెలిపింది. ఇట్టి నిర్మాణం ఎవరు చేసారని తెలుసుకోగా మూల ప్రభాకర్ రెడ్డి , పెరుకరి శ్రీనివాస్, జోముకుంట మల్లయ్యలు చేసారని తెలిసిందని , తనకి తగిన న్యాయం చేయాలనీ బాధితురాలు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదులో తెలిపింది. వెంటనే కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేయగా బాధితురాలి తల్లి అయిన భూపతి రాజమణి ఇట్టి స్థలాన్ని శ్రీ ప్రియ ఎస్టేట్ రియల్ ఎస్టేట్ కంపెనీ ద్వారా కొనుగోలు చేసిందని, ఇట్టి రియల్ ఎస్టేట్ కంపెనీని దాదాపు 15 ఎకరాల 22 గుంటల స్థలాన్ని వెంచర్ గా 1993 నుండి 1996 వరకు ఎన్ హెచ్ భాస్కర్ రెడ్డి అనే వ్యక్తి ఓపెన్ ప్లాట్ లుగా అభివృద్ధి పరిచి పలువురికి విక్రయించాడని, అట్టి ప్లాట్ లను విక్రయించుటకు గాను కొంతమందిని ఆభూములకు సంబంధించిన యజమానులనే ప్లాట్ విక్రయ ఏజెంట్ లుగా నియమించుకున్నాడని అందులో జోముకుంట మల్లయ్యకూడా ఒక పట్టేదారు కాగా , మూల ప్రభాకర్ రెడ్డి లు ఇరువురు ఏజెంట్ లుగా కూడా పనిచేశారని,ఆసమయంలో అట్టి భూముల అమ్మకాలు , కొనుగోళ్లలో లోపాలను గ్రహించిన వీరు తప్పుడు అగ్రిమెంట్ లు చేసి , సరైన హద్దులు చూపించకుండా మొదలు ఎన్ హెచ్ భాస్కర్ రెడ్డి కి జి .పి .ఏ. ద్వారా రిజిస్ట్రేషన్ చేసి అట్టి భూమిలో ప్లాట్ లుగా చేసి పలువురికి విక్రయించారని తెలిసినప్పటికీ, తరువాత అప్పటికే చేసిన అగ్రిమెంట్ లను మోసపూరితంగా దురుద్దేశంతో నిలిపివేసి తిరిగి మూల ప్రభాకర్ రెడ్డి,జోముకుంట మల్లయ్య లు వారి బంధువుల పేరిట సేల్ రిజిస్ట్రేషన్ లు చేసి అట్టి భూములను ఆక్రమించారని తేలిందని నిందితుల ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారిపై 447, 427,467,468,471,420,120- బి , 506 రెడ్ విత్ 34 ఐపీసీ ప్రకారం కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి నిందితులను కరీంగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఏ ప్రదీప్ కుమార్ కోర్ట్ లో హాజరు పరచగా, జిల్లా మేజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించగా నిందితులను జైలుకు తరలించారు.

## త్వరలోనే పెండింగ్ బిల్లులకు మోక్షం

**పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ**

**జగిత్యాల ప్రతినిధి : జూలై 25 ( ప్రజాజ్యోతి ) :** గత కొంతకాలంగా పెండింగ్ లో ఉన్న జీపీఎఫ్ మెడికల్ సరెండర్ లీవ్ బిల్లులన్నీ వచ్చే మాసంలో చెల్లింపులు జరుగుతాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క శాసనసభలో హామీ ఇవ్వడం పట్ల పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యల్ల అమర్నాథ్ రెడ్డి బోయిని పెల్లి ఆనంద్ రావు ధన్యవాదలు తెలియజేశారు. పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత నమోదులో భాగంగా జగిత్యాల అర్బన్ మండలంలో ని ధరూర్ కాలనీ మోతే,ధరూర్, టి ఆర్ నగర్, హుస్నాబాద్,లింగంపేట్, గాంధీనగర్,కాజీపుర న్యూహై స్కూల్ పాఠశాలలో సభ్యత నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఐదు డిఏ లను వెంటనే చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వడం పట్ల వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వుటూరి మహేష్, అర్బన్ శాఖ అధ్యక్షులు బాసిత్,జిల్లా బాధ్యులు చందన, మండల బాధ్యులు శోభన,షఫీ, రమేష్, ప్రవీణ్, రాజేష్, శ్రీదేవి,శశికళ,తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత ఐ వి ఎఫ్ క్యాంప్ విజయవంతం

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**వరల్డ్ ఐ వి ఎఫ్ ఎంబ్రియాలజీ డే ను పురస్కరించుకొని నేడుసీనియర్ గైనకాలజిస్ట్, ఇన్ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డా.బంగారి రజనీ ప్రియదర్శిని ఆధ్వర్యంలో గురువారం స్థానిక రజనీ ఫెర్టిలిటీ సెంటర్ కరీంనగర్ లో పిల్లలు లేని దంపతులకు ఉచిత ఐ వి ఎఫ్ వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని రెనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధినేత ప్రో.డా.బంగారి స్వామి గారు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.బంగారి రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ. ప్రపంచంలో సుమారు ఎనిమిది నుండి పది శాతం మంది పిల్లలు లేని సమస్యతో బాధపడుతున్నారు అని మన భారత దేశంలో సుమారు పదిహేను నుండి ఇరవై అయిదు శాతం ప్రజలు ఈ సమస్యతో బాధపడుతున్నారు అని రాబోయే కాలంలో ఇది ప్రధాన సమస్యగా తయారవుతోంది అని అన్నారు. ఈ సమస్యకు ప్రధాన కారణాలు ఆలస్యంగా వివాహం చేసుకోవడం, పిల్లలు ఆలస్యంగా కనడం, వృత్తి పరమైన కారణాలు, జంక్ ఫుడ్ తినడం, స్థూలకాయం, ఆల్కహాల్ తీసుకోవడం, ప్రోగ తాగడం, వాతావరణ మార్పులు అని అన్నారు, ఈ సమస్యను స్త్రీ, పురుషులు సమాన భాధ్యత అని అన్నారు. ఉత్తర తెలంగాణాలోనే అత్యధిక సక్సెస్ రేటు కలిగి ఉండడంలో మా సిబ్బంది పాత్ర ఎంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెనే హాస్పిటల్స్ చైర్మన్ ప్రో. డా. బంగారి స్వామి గారు మాట్లాడుతూ రజనీ ఫెర్టిలిటీ సెంటర్ లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన ల్యాబ్ ఉందని, డా. రజనీ ప్రియదర్శిని నిరంతరం ఒక విద్యార్థినిలా నేర్చుకుంటూ ఐ వి ఎఫ్ చికిత్సా విధానంలో క్రొత్త పద్ధతులను పాటిస్తూ పిల్లలు లేని ఎంతో మంది



దంపతుల కలలను సాకారం చేస్తున్న ఆమె కృషిని అభినందించారు. ఇన్ఫర్టిలిటి చికిత్సా అనేది ఎంతో కృషితో ఒక సమిష్టి కృషి వల్ల విజయవంతం అవుతుందని అన్నారు. ఈ చికిత్స కోసం రెండు తెలుగు రాష్ట్రాల నుండి వస్తున్న వారికి నివాస వసతి కూడా ఉచితంగా అందించే విధంగా ఏర్పాట్లు చేయబోతున్నామని అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి సుమారు 120 మంది హాజరైననారు. ఈ కార్యక్రమంలో గుండె వైద్య నిపుణులు డా. దినకర్ తాటిమట్ల, జనరల్ ఫీజీషియన్ డా.నిఖిల్ లక్ష్మణ్, ఎంబ్రియాలజిస్ట్ డా.ప్రదీప్, అనస్థీషియా వైశ్యులు డా.దామోదర్ రెడ్డి, డా.మౌనిక, డా. అవనిజ, బయోమెడికల్ ఇంజనీర్ రతన్, హాస్పిటల్ జనరల్ మేనేజర్ అరవింద్ బాబు,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో వాల్టా చట్టం ఉల్టా పల్టా



### ఇష్టం వచ్చినట్లు చెట్ల నరుకుతున్న స్థానికులు
### పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు చేసిన స్థానికులు

**ప్రజా జ్యోతి ఎల్లారెడ్డిపేట జులై 25 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం లోని ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఇష్టం వచ్చినట్లు చెట్లను నరుకుతూ వాల్టా చట్టాన్ని ఉల్టా పల్టా చేయడంతో గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కు స్థానికులు ఫిర్యాదు చేశారు. ఎల్లారెడ్డిపేట ఐఓబి బ్యాంక్ పక్కన ఓ వ్యక్తి వేప చెట్టును నరికి వేశాడు. ఒకవైపు పర్యావరణ కాలుష్య నివారణకై ప్రభుత్వం ఎంతో ఖర్చు చేసి ఇంటింటా మొక్కలు నాటండి పర్యావరణ కాలుష్యాన్ని కాపాడండి అనే నినాదంతో మొక్కలు నాటుతుంటే మరోవైపు కొంతమంది అనవసరంగా వారికి ఎలాంటి అడ్డు అదుపు లేకుండా ఎవరేం చేస్తారో చూస్తాం అన్నట్లుగా చెట్లను బొత్తిలోకి నరికేస్తూ వాల్టా చట్టాన్ని ఉల్టా పల్టా చేస్తున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ను వివరణ కోరగా ఎవరైతే చెట్లను నరుకుతారో వారికి కచ్చితంగా జరిమానా విధిస్తామని తెలిపారు.




# రాజకీయ వైరంతో కాళేశ్వరంపై కుట్రలు

మొదటి పేజీ తరువాయి

కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రపంచంలోనే అతిపెద్ద బహుళ-దశల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్, ఈ ప్రాజెక్ట్ కారణంగా, తెలంగాణ అతి పెద్ద ధాన్యాగారంగా మారింది. పంజాబ్, హర్యానాల నీటి సమృద్ధికి పోటీగా వ్యవసాయ విస్తరణ సాధించబడింది. ఈ విజయం ఉన్నప్పటికీ, మేడిగడ్డ వద్ద జరిగిన ఒక చిన్న సంఘటన కాళేశ్వరం విఫలమైన ప్రాజెక్టుగా ముద్ర వేయడానికి అతిశయోక్తి. గత ఎనిమిది నెలలుగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం లక్షలాది మంది రైతుల జీవితాలతో ఆడుకుంటోందన్నారు.. గతేడాది ఇదే రోజున ఎల్ఎండీలో 12 టీఎంసీలకు పైగా నీరు ఉండేది. మేము సరైన సమయంలో పంపింగ్ చేయడం ద్వారా %ూవీణ% యొక్క పూర్తి సామర్థ్యాన్ని నిర్ధారించాము, రైతులకు విశ్వాసం కల్పించాము. ఈ ఏడాది చాలా తక్కువ వర్షపాతం నమోదైంది, అయినప్పటికీ పంపింగ్‌కు సంబంధించి ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు.



మేడిగడ్డ వద్ద లక్షలాది క్యూసెక్కుల నీరు వృథాగా పోతున్నా ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు వద్ద నీటి పంపకాలు ప్రారంభించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ పర్యటనకు శ్రీకారం చుట్టాం. ఎల్ఎండీ, మిడ్ మానేరు, ఎల్లంపల్లి, ఎస్ఆర్ఎస్పీ సహా అన్ని రిజర్వాయర్లను నింపాలని డిమాండ్ చేస్తున్నాం. రాజకీయ కక్షసాధింపుతో పంపింగ్ ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తరువాత, ప్రభుత్వం రైతులకు మరియు ప్రజలకు నష్టం కలిగించడానికి తగినంత వర్షపాతం యొక్క సాకును ఉపయోగించుకోవచ్చు. కన్నెపల్లి వద్ద పంపులను యాక్టివేట్ చేస్తే రిజర్వాయర్లన్నీ నిండుతాయి. రిజర్వాయర్లలో మొత్తం 140 టీఎంసీల సామర్థ్యంలో 35 టీఎంసీలు కూడా నిండలేదు. మేడిగడ్డ నుంచి నీటిని విరివిగా పంపింగ్ చేసేందుకు పుష్కలంగా అవకాశం ఉంది. మల్లన్న సాగర్‌లో 50 టీఎంసీలు, కొండపోచమ్మ సాగర్‌లో 15 టీఎంసీలు నింపితే హైదరాబాద్ ప్రజలకు తాగునీటి కష్టాలు తీరుతాయి. అయితే కేసీఆర్ పరువు తీసే కుట్రలో ఈ ప్రయత్నాలు పక్కదారి పడుతున్నాయి. మేడిగడ్డ కొట్టుకుపోతుందని, లక్షల కోట్ల నీరు వృథా అవుతోందని ఎనిమిది నెలలుగా మీరు చేస్తున్న ప్రచారం నిరాధారమని తేలింది. ఎండిపోతున్న రిజర్వాయర్ల పరిస్థితి, రైతుల కష్టాలను ఈ శాసనసభ సమావేశాల దృష్టికి తీసుకెళ్లేందుకు మన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చారు. నీటి పంపకాలను ప్రారంభించనందుకు రైతుల తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని బాధ్యులను చేస్తాం. పది లక్షల క్యూసెక్కుల వరదకు మేడిగడ్డ అండగా నిలిచింది. రాజకీయ లబ్ధి కోసం రైతుల జీవితాలతో ఆడుకోవద్దని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నాను. పరిస్థితులు అనుకూలిస్తే అన్ని బ్యారేజీలను సందర్శిస్తాం. ఎండిపోతున్న రిజర్వాయర్లను, రైతుల పోరాటాలను ప్రభుత్వానికి తెలియజేసేందుకు కృషి చేయాలని అన్నారు.

# డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికై దోస్త్ ప్రత్యేక కౌన్సిలింగ్

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి దోస్త్ ప్రత్యేక కౌన్సిలింగ్ ను గురువారం నుండి చేపడుతున్నట్లు ఉన్నత విద్యా మండలి చైర్మన్ తెలియజేశారు. ఇందుకు గాను శాతవాహన విశ్వవిద్యాలయం లో పరిధిలో ఉన్న డిగ్రీ కళాశాలలో ఇంకా ఎవరైనా విద్యార్థులు డిగ్రీ అడ్మిషన్ పొందని వారు ఈ దోస్త్ ప్రత్యేక కౌన్సిలింగ్ ను వినియోగించుకోవాలని, ఈనెల 25 నుండి ఆగస్టు 2వ తేదీ వరకు రిజిస్ట్రేషన్, ఈనెల 27 నుండి ఆగస్టు 3 వరకు వెబ్ ఆప్షన్స్ మరియు ఆగస్టు 6న సీట్ల కేటాయింపు ఉంటుందని, ఆగస్టు 9 లోగా రిపోర్టు చేయాలని, డిగ్రీ మొదటి సంవత్సరం తరగతులు దోస్త్ షెడ్యూల్ ప్రకారం ఈనెల 15 వ తేదీ నుండి ప్రారంభించామని దోస్త్ కోఆర్డినేటర్ ప్రో. సుజాత సూరేపల్లి ఒక ప్రకటనలో తెలియచేశారు.

### ప్రజలకు ఆమోదయోగ్యమైన ప్రజా సంక్షేమ అభివృద్ధి బడ్జెట్

# బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య




**ప్రజా జ్యోతి ఎల్లారెడ్డిపేట జులై 25 :** ఇది అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యమైన ప్రజా సంక్షేమ అభివృద్ధి బడ్జెట్ అని తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ప్రజల ఆశయాలకు అనుకూలమైన బడ్జెట్ గా దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరసయ్య మాట్లాడుతూ తెలంగాణ 2024 -25 వార్షిక బడ్జెట్ ను 2 ,91,159 కోట్లుగా అసెంబ్లీలో డిప్యూటీ సీఎం ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టి రైతులకు పేద ప్రజలకు పెద్దపీట వేసినట్లు ఆయన తెలిపారు.6 గ్యారంటీలకు డోకా లేకుండా పఫండ్ కేటాయించారని వాస్తవాలకు తగ్గట్టు పద్దు ఉందని, సాగునీటి నీటిపారుల శాఖకు 26 వేల కోట్లు సంక్షేమానికి 40 వేల కోట్లు కేటాయించడం పట్ల ఆయన హార్షం వ్యక్తం చేశారు. 72,659 కోట్లను వ్యవసాయ రంగానికి కేటాయించారని అలాగే ఇందిరమ్మ ఇళ్లపై కూడా రాష్ట్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసిందని ముఖ్యంగా ఇందిరమ్మ మహిళ పథకం ద్వారా పేదలకు 5 లక్షల సహాయం ఎస్సీ ఎస్టీలకు ఆరు లక్షలు ఇవ్వనున్నట్లు ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇల్లు బడ్జెట్లో కేటాయించారని అన్నారు.భూమిలేని రైతు కూలీలకు మార్పు తీసుకురావడానికి ఏడాదికి 12 ఆర్థిక సాయం అందిస్తామన్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబుకు పొన్నం ప్రభాకర్కు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డికి ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ భాయి ,కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు,కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి, గుర్రపు రాములు,గొల్లకురుమ యాదవ సంఘాల మండల అధ్యక్షులు మెండే శ్రీనివాస్ యాదవ్,సద్ది పద్మారెడ్డి గుర్రపు రాములు, గంట రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**జగిత్యాల ప్రతినిధి : జూలై 25 ( ప్రజాజ్యోతి ) :** బీర్పూర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని గురువారం రోజున జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సంబంధించిన , రికార్డ్స్ సరిగ్గా నమోదు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. అనంతరం ధరణి సమస్యలపై ఎమ్మార్వో ఆఫీస్ వచ్చే అన్ని ఫిర్యాదులను స్వతరమే పరిష్కరించాలని అన్నారు. అధికారులకు అందరు సమయపాలన పాటించాలని సూచించారు. ఆఫీస్ పరిసరాలు పరిశీలించి శుభ్రంగా ఉంచాలని ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయాలని చెప్పారు . కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డీఓ మధు సుధను , ఎమ్మార్వో మండల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నేరాలను నియంత్రించేందుకు సాంకేతిక పరిజ్ఞానంని ఉపయోగించాలి





### చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, అక్రమ వ్యాపారాల పై నిఘా ఉంచాలి
### హాఫ్ ఇయర్లీ క్రైమ్ మీటింగ్ సమావేశంలో జిల్లా ఎస్ పి అశోక్ కుమార్

**జగిత్యాల ప్రతినిధి : జులై 25 ( ప్రజాజ్యోతి ) :** జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో గురువారం రోజున ఈ సంవత్సరం గడిచిన 6 నెలలో అన్ని పోలీస్ స్టేషన్లు మరియు ఇతర కార్యాలయాల పనితీరుపై, నమోదైన కేసుల పై సమీక్ష సమావేశాన్ని జిల్లా ఎస్ పి అశోక్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ పి మాట్లాడుతూ.... గడిచిన ఆరు నెలల్లో పోలీస్ స్టేషన్ యొక్క పనితీరును, కేసుల చెదనలో సాధించిన పురోగతిని అంచనా వేసుకుంటూ రానున్న ఆరు నెలల్లో మరింత దృఢ నిశ్చయతో పనిచేయాలని అధికారులకు సూచించారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. డి ఎస్ పి లు, సి. ఐ లు తమ పరిధిలో ఉండే పోలీస్ స్టేషన్ లలో నమోదైన వివిధ రకాల కేసులు యొక్క స్థితిగతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సంబంధిత ఎస్.ఐ లకు కేసుల దర్యాప్తు కు సంభందించి సూచనలు ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే దిశగా కృషి చేసి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళల భద్రత లక్ష్యంగా పనిచేసే చేయాలని మహిళలు చిన్నపిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన , ఎలాంటి దాడులకు పాల్పడిన వారిపై చట్టపరం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో కలిసి ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలను గుర్తించి వాటి నివారణకు సూచి బోర్డ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాల దృష్ట్యా ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్ధంగా పని చేయాలని అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని సూచించారు. జిల్లాల, రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజాయి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రించాలన్నారు. అక్రమ కార్యకలాపాలు అయిన గుట్కా, ఇసుక అక్రమ రవాణా, పేకాట,గుడుంబా, %ూణూ% రైస్, వాటి పై నిఘా ఉంచి దాడులు నిర్వహించి అరెస్ట్ చేయాలని సూచించారు. నేర స్వభావం కలిగిన వ్యక్తులను పోలీస్ స్టేషన్ ల వారిగా గుర్తించి బైండోవర్ చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్ పి లు వినోద్ కుమార్ , భీమ్ రావు ,డిఎస్పి లు రవీంద్ర కుమార్, రఘు చంధర్, ఉమా మహేశ్వర రావు, రంగా రెడ్డి , డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సి.ఐ లు వేణుగోపాల్,రామ్ నరసింహారెడ్డి, రవి,సురేష్ ,నిరంజన్ రెడ్డి, మరియు ఎస్.ఐ లు,డి సి ఆర్ బి , ఐటీ కోర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

### సింగరేణి పెద్ద ఎత్తున మొక్కలు నాటడం అభినందనీయం
### రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్

**గోదావరిఖని , జులై 25 (ప్రజాజ్యోతి)**

మొక్కలతోనే పర్యావరణాన్ని పరిరక్షించవచ్చునని రామగుండం నగర పాలక మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ అన్నారు. గురువారం రామగుండం ఏరియా -1 మేడిపల్లి ఓపన్ కాస్ట్ డంప్ యార్డు లో ఘనంగా వృక్షారోపన్ అభియాన్ వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు.రామగుండం మేయర్ బంగి అనిల్ కుమార్, రామగుండం కార్పోరేషన్ కమిషనర్ శ్రీకాంత్, ఆర్.జి. 1 ఏరియా జిఎం చింతల శ్రీనివాస్ , ఆర్జీ.1 సింగరేణి సేవా అధ్యక్షురాలు చింతల లక్ష్మి శ్రీనివాస్ ముఖ్య అతితులుగా హాజరై మొక్కలు నాటారు.ఈ సందర్భంగా రామగుండం మేయర్ మాట్లడుతూ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆదేశానుసారం వృక్షారోపన్ అభియాన్ వన మహోత్సవం మొక్కలు నాటు కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. నాటిన ప్రతి మొక్కను పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు. మొక్కలు నాటడం వల్ల పర్యావరణ సమతుల్యం పెంచిన వారమవుతామన్నారు.సింగరేణి యాజమాన్యం పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటిని పర్యవేక్షిస్తుందని అభినందించారు.సింగరేణి యాజమాన్యం ఇదే స్ఫూరిని కొనసాగించాలని కోరారు. కోల్ బెల్ట్ ప్రాంతంలో పచ్చదనాన్ని పెంచి పర్యవరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఆర్జీ-1 జియం చింతల శ్రీనివాసు మాట్లడుతూ వృక్షారోపన్ అభియాన్/వన మహోత్సవం చాల గొప్ప కార్యక్రమం అని, గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం అధిక




ఉష్ణోగ్రతలు తగ్గించేందుకు ఖాలీ ప్రదేశాలలో మొక్కలు నాటలని, నాటిన ప్రతి మొక్కను పరిరక్షించాలని తెలిపారు. మొక్కలను నాటడం వలన ఈ పచ్చదనం వలన 33 శాతం పర్యావరణ సమతుల్యత పెంచినవారమవుతామని తెలిపారు.విరివిగా మొక్కలు నాటటం వల్ల పర్యావరణం తో పాటు భూ మండలం కూడా రక్షించవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో సి.ఎం.ఓ.ఐ నాయకులు పోనోగోటి శ్రీనివాస్, ఎస్.ఓ.టు జిఎం రాం మోహన్, ఏజీఎం పర్సనల్ సి.హెచ్ లక్ష్మి నారాయణ, ఏరియా సేఫ్టి అధికారి భైధ్య, ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, ప్రాజెక్ట్ అధికారి చంద్ర శేఖర్, ఏజెంట్ చిలక శ్రీనివాస్, మల్లిఖార్జున్ యాదవ్, అభిలాష్, డిజీ.ఎం వర్క్ షాప్ జితేందర్ సింగ్, డి.వై.ఎస్.సి వరప్రసాద్ పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనుల ఆకస్మిక తనిఖీ

### జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్
### మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

**జగిత్యాల ప్రతినిధి : జూలై 25 ( ప్రజాజ్యోతి ) :** జగిత్యాల పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశించారు. జగిత్యాల కేంద్రంలో చేపడుతోన్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఆకస్మిక తనిఖీ చేశారు.





పురపాలిక పరిధిలో నిర్మించనున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. పట్టణ ప్రగతి నేపథ్యంలో పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడంలో ముందుండాలని పేర్కొన్నారు. జగిత్యాల పట్టణ అభివృద్ధికి సమస్టిగా అధికారులు కృషి కలెక్టర్ సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో పారిశుద్ధ్యం మెరుగు పరిచే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. పట్టణ పారిశుద్ధ్య, అభివృద్ధి, గ్రీనరీ పనులపై కలెక్టర్ తో మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.కలెక్టర్ వెంట జగిత్యాల మున్సిపల్ కమిషనర్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వం ప్రవేశ పెట్టిన
# బడ్జెట్ రాష్ట్ర ప్రగతికి నిదర్శనం


### జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు
### తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి



**జగిత్యాల ప్రతినిధి : జూలై 25 ( ప్రజాజ్యోతి ) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర ప్రగతికి నిదర్శనమని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ వ్యవసాయం కు ప్రాధాన్యత ఇవ్వడం, అలాగే వంటింటి భారం తగ్గించేందుకు సిలిండర్ లకు, ప్రతి ఇంటికి జీరో కరెంట్ కు నిధులు కేటాయించడంతో పాటు, స్త్రీ శిశు సంక్షేమ శాఖకు కేటాయించిన నిధులతో మహిళా సంరక్షణ కు పెద్ద పీట వేశారని, విద్యకు ప్రాధాన్యత, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ ల సంక్షేమంకు కేటాయించిన నిధులతో సబ్బండ వర్గాల బడ్జెట్ నిలిచిందని అన్నారు.

## పెండింగ్ ధరణి దరఖాస్తుల
# పరిష్కారానికి చర్యలు

### అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్



**సుల్తానాబాద్ జూలై 25 (ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సుల్తానాబాద్ తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక ప్రకారం పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో అవసరమైన ధ్రువీకరణ చేపట్టి పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు. మీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్య కేంద్రాల ఏర్పాటు హర్షణీయం

### సిపిఎస్ రద్దు దిశగా అడుగులు వెయ్యాలి



**జగిత్యాల ప్రతినిధి : జులై 25 ( ప్రజాజ్యోతి ) :** తెలంగాణ రాష్ట్ర 2024 -25 వార్షిక బడ్జెట్ ను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క నైపుణ్య కేంద్రాల ఏర్పాటు మరియు ప్రపంచ స్థాయి పాఠశాల ల ప్రకటన చెయ్యడం హర్షణీయం అని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ (%ూజ్పూూజుఖ%) రాష్ట్ర ఉపాధ్యక్షుడు మ్యాన పవన్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో 2324 కోట్ల తో అంతర్జాతీయ ప్రమాణాలతో శిక్షణ తో పాటు ఉద్యోగాలు పొందేవిధం గా 65 ఐ టి ఐ లను ఆధునికీకరణ చేయడమే కాకుండా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి అత్యున్నత విధానాల అమలు చేయడం తో పాటు రాష్ట్రంలో ని ప్రతి యూనివర్సిటీ లో మౌలిక సదుపాయాల ఏర్పాటు కొరకు 500 కోట్లు ప్రాతిపదించడం ప్రతి మండలంలో అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ పాఠశాల ఏర్పాటు చేస్తామని హామీ,విద్యార్థులు డ్రగ్స్ నుండి దూరం వుండేలా చర్యలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్రంలో విద్య కు కేటాయించిన నిధులు పూర్తి స్థాయిలో వినియోగం లోకి వచ్చేలా చూడాలని తెలంగాణ రాష్ట్రములోని 3లక్షల 69 వేల ఉద్యోగ ఉపాధ్యాయులతో పాటు 2 లక్షల 87 వేల పెన్షనర్స్ కు సకాలంలో వేతనాలు ఇవ్వడం పాటు సకాలం లో డి ఏ లు మరియు మ్యానిఫెస్టోలో పొందుపరిచిన పాత పెన్షన్,పి ఆర్ సిఅమలు దిశలో ప్రజా పాలన ప్రభుత్వం ప్రయత్నం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో గంగాధరి మహేష్,సర్వ సతీశ్,గొల్లపల్లి మహేశ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# లైఫ్ సేవియర్ అవార్డు అందుకున్న 108 సిబ్బంది





**సిరిసిల్ల: జులై 25 (ప్రజా జ్యోతి)**

ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ద్వారా నడపబడుతున్న 108 అత్యవసర అంబులెన్స్ సేవలలో ఏప్రిల్, మే, జూన్ త్రైమాసికంలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన మెడికల్ టెక్నీషియన్ అలుగొండ ప్రవీణ్ మరియు పైలట్ నరేష్ లను 108 సంస్థ ప్రధాన కార్యనిర్వహణ అధికారి ( తెలంగాణ స్టేట్ హెడ్) ఎంఏ ఖాలిద్ హైదరాబాదులోని 108 సంస్థ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో లైఫ్ సేవియర్ అవార్డులు ప్రధానం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఏదైనా రోడ్డు ప్రమాదం లేదా అనారోగ్య సమస్యలు జరిగినప్పుడు సమాచారం అందుకున్న వెంటనే హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన క్షతగాత్రులను అంబులెన్స్ లోకి తీసుకొని గాయాలు తగిలిన చోట కట్లు కట్టడం తగిన మోతాదులో ఆక్సిజన్ అందిస్తూ బిపి షుగర్ లెవెల్స్, నాడీ పరీక్ష, గుండె యొక్క లయ స్థితి, లాంటివి పరీక్షలు నిర్వహించి పేషెంట్ యొక్క సమాచారాన్ని హైదరాబాద్ కాల్ సెంటర్లోని డాక్టర్ కు ఫోన్ కాల్ లో సమాచారం అందించి వారు ఇస్తున్న ఇస్తున్న సూచనలను పాటిస్తూ కావలసిన మందులను అందిచి ఒకవేళ పేషంట్ అపస్మారక స్థితిలోకి వెళ్ళినట్లయితే సీ,పి,ఆర్ చేస్తూ గోల్డెన్ అవర్ లో త్వరితగతిన ఆసుపత్రికి చేర్చి క్షతగాత్రుల ప్రాణాలు కాపాడడంలో కీలకపాత్రను పోషించిన మెడికల్ టెక్నీషియన్ మరియు పైలట్లకు ప్రతి త్రైమాసికంలో లైఫ్ సేవియర్ అవార్డులు ప్రధానం చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ షేక్ సలీం జిల్లా మేనేజర్ రాము పాల్గొన్నారు.

# ముత్తారం మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీకర్ష**

**ముత్తారం, జూలై 25: (ప్రజా జ్యోతి)**





జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలం లక్కారం గ్రామాలలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పోతారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను ,పాఠశాలలోని టాయిలెట్లు, భోజన శాల, కిచెన్ ఏరియా ను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలోని తరగతి గదులను తనిఖీ చేసి ప్రాథమిక తరగతుల విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలను కలెక్టర్ పరీక్షించారు. విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని, పిల్లలకు తప్పనిసరిగా చదవడం , రాయడం, బేసిక్ మ్యాథ్స్ రావాలని అన్నారు. లక్కారం గ్రామంలోని పాఠశాల ప్రహారి గోడ పాక్షికంగా దెబ్బతినడం గమనించిన కలెక్టర్ వెంటనే మరమ్మత్తులు చేయాలని అధికారులకు సూచించారు. పాఠశాల ప్రాంగణంలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. పోతారం జడ్పిహెచ్ఎస్ పాఠశాల గ్రౌండ్ లెవెలింగ్ చేయాలని, కాంపౌండ్ వాల్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ముత్తారం ఎంపిపిఎస్ పాఠశాల వద్ద కూలిపోయే దశలో నిరుపయోగంగా ఉన్న 3 తరగతి గదులను తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి డాక్టర్ అమరేందర్ కు పలు సూచనలు చేశారు. ముత్తారం సహకార సంఘం ను తనిఖీ చేసి మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ మరియు చైర్మన్ అల్లాడి యాదగిరిరావుతో మాట్లాడి స్టాక్ పై చర్చించారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట డివిజనల్ పంచాయతీ అధికారి కే సతీష్, ముత్తారం ఎంపీడీవో జి.లలిత, మండల పంచాయతీ అధికారి బి.వేణుమాధవ్, పంచాయతీరాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం. వరలక్ష్మి, ఏపిఎం డి.పద్మ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డిఎంహెచ్ఓ

**సిరిసిల్ల: జులై 25 (ప్రజా జ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం రాజన్న సిరిసిల్ల: 2024 జూలై 25 న జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి రాజన్న సిరిసిల్లగా డాక్టర్ ఎం. వసంతరావు నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఙ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేయడం జరిగింది. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాల సిబ్బంది , డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్., రజిత, డిప్యూటీ డి ఎం హెచ్ డాక్టర్. రాజగోపాల్ పరిపాలన అధికారి చేపూరి శ్రీనివాస్ , డెమో రాజకుమార్, డీపీఎంవోలు సురేష్ శ్రీనివాస్ హెచ్ ఈ ఓ లింగం, మహేష్ కార్యాలయ సిబ్బంది శాలువాతో, బొకేతో నూతన డి ఎం హెచ్ వో డాక్టర్ వసంత రావు ని సన్మానించారు.






# ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ

**వేములవాడ జూనియర్ కళాశాలలో వసతులు పరిశీలించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**





**సిరిసిల్ల: జులై 25 (ప్రజా జ్యోతి)**

వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలోని తరగతి గదులు, భవనం, స్విచ్ బోర్డ్స్, ఫ్యాన్లు, విద్యుత్ దీపాలు, టాయిలెట్స్, కళాశాల మైదానం పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. గతేడాది ఇంటర్ ఫలితాలపై ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. కళాశాల మైదానంలో నిలిచిన నీటిని తొలగించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. తరగతి గదులు, ఆవరణలో పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. కళాశాలలో కావాల్సిన సౌకర్యాలపై ఒక నివేదిక ఇవ్వాలని పేర్కొన్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి ఆయా సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడుతామని కలెక్టర్ తెలిపారు. ఇక్కడ కళాశాల ప్రిన్సిపాల్ ప్రమోద్ రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జూనియర్ కాలేజ్ ముందు గుంతలు పూడ్చండి సారు



**ముస్తాబాద్ జూలై 25(ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రధాన గేటు ముందు రోడ్డు గుంతలు పడి చాలా రోజులు అవుతుందని,విద్యార్థులు కళాశాల లోపటికి వెళ్లాలంటే బురద నీటిలో నుంచి వెళ్లే పరిస్థితి ఏర్పడిందని,అధికారులు స్పందించి వెంటనే గుంతలు పూడ్చాలని విద్యార్థులు కోరుతున్నారు.దీనిపై మండల ప్రత్యేక అధికారి తాహసిల్దార్ సురేష్ కు తెలుపగా రెండు మూడు రోజుల్లోనే గుంతలు పూడుస్తామని తెలిపారు.

# నిరాశ పరిచిన బీసీల సంక్షేమ బడ్జెట్

**కరీంనగర్ జిల్లా బీసీ యువజన సంఘం అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్**

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** ప్రతిసారి చిన్నచూపు చూస్తు బీసీలను అణిచివేసే ధోరణిలో ప్రభుత్వాల తీరు జనాభాలో 56% ఉన్న బీసీలకు ఈసారి కూడా బడ్జెట్లో 2,91,159 కోట్లలో బీసీ సంక్షేమానికి 9200 కోట్లు బీసీల సంక్షేమానికి ఏ మేరకు సరిపోతాయని కరీంనగర్ జిల్లా బీసీ యువజన సంఘం అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీలకు మొండి చేయి అరకొరగా నిధులు కేటాయించి చేతులు దులుపుకుంటున్న ప్రభుత్వాలు బీసీలకు మొండి చేయి చూపియడం సరికాదని అన్నారు.



# నరేంద్ర మోడీ మార్క్ పరిపాలనకు ముక్కుతాడు వేసిన ఎన్డీఏ పక్షాలు

**కేంద్ర బడ్జెట్లో బీహార్,ఆంధ్రప్రదేశ్ కు పెద్దపీట వేసి తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసిన మోడీ.**

**సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వానికి ప్రజలు చెక్ పెట్టి,నరేంద్ర మోడీ మార్క్ పరిపాలనకు ఎన్డీఏ పక్షాలు ముక్కుతాడు వేశాయని అందుకే కేంద్ర బడ్జెట్లో ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలైన బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు అధిక నిధులు కేటాయించి తెలంగాణ రాష్ట్రానికి మోడీ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి మండిపడ్డారు. గురువారం గణేష్ నగర్ బైపాస్ రోడ్డులో గల ఎల్ఐసి ఏజెంట్ల సంఘం భవనంలో రెండు రోజులపాటు జరగనున్న సీపీఐ ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయ శిక్షణ శిబిరాలను చాడ వెంకటరెడ్డి ప్రారంభించారు. శిక్షణా శిబిరాలకు సీపీఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి అధ్యక్షత వహించారు. శిక్షణా శిబిరాల ప్రారంభ సూచికగా ఏర్పాటు చేసిన సీపీఐ పతాకాన్ని సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశంలో బిజెపి పట్ల ప్రజల్లో రోజురోజుకు వ్యతిరేకత పెరిగిపోతుందని, గత రెండు పర్యాయాలు కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం, నిరుద్యోగాన్ని నిర్మూలించకపోవడం,నల్లధనం వెనక్కు తీసుకురాక పోవడం, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పెట్టుబడి దారులకు, కార్పోరేట్ శక్తులకు ధారాదత్తం చేయడం,44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి కార్మిక హక్కులను కాలారాయడం, చేయడాన్ని దేశ ప్రజలు గమనించి పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి తగిన గుణపాఠం చెప్పారని, ఎన్డీఏ పక్షాల మద్దతుతో మూడోసారి మోడీ ప్రధానమంత్రి అయ్యారని అయినా మోడీ తీరులో మార్పు లేదని,ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలను మోడీ విస్మరించి బడ్జెట్లో ఆయా రాష్ట్రాలకు నిధులు ఇవ్వకపోవడం అత్యంత దుర్మార్గమని, ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు ఈ దేశంలో అంతర్భాగం కావా అని వెంకటరెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ తో పాటు బీజేపి ఎంపీలకు బడ్జెట్ కేటాయింపులు కనిపించడం లేదా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయని వీరిని ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. నీళ్లు,నిధులు, నియామకాల ప్రాతిపాదికన ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి 10 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన కెసిఆర్ పూర్తిగా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసి ప్రశ్నించే గొంతుకలను అణచివేశారని, తెలంగాణ లో ఆత్మగౌరవ పరిపాలన కొనసాగలేదని, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో అనేక అవినీతికి ఆజ్యం పోసారని,వాటిపై ఆత్మ విమర్శ చేసుకోకపోగా నేడు ఎల్ఎండి,మేడిగడ్డ ప్రాజెక్టుల పర్యటన చేయడమెంటని, ఎస్సీ,బీసీ సబ్ ప్లాన్ లను నిర్వీర్యం చేశారని,భూ సమస్యలు పరిష్కరించలేదని, కేసీఆర్ వైఖరి పట్ల ప్రజలు విసిగి వేసారి గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టారని చాడ తెలిపారు.అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యంత్రి ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని,ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకోవడం కాదు ప్రజాపాలన సక్రమంగా నిర్వహించి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించినప్పుడే ప్రజల విశ్వాసం పొందుతారని,అర్హులకు ఇండ్ల స్థలాలు,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు తక్షణమే అందించాలని, ఫీజు రీయంబర్స్మెంట్,స్కాలర్ షిప్స్ ఇవ్వాలని,ధరణి పోర్టల్ లో ఉన్న లొసుగులు సవరించి రైతుల భూ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి చాడ వెంకటరెడ్డి సూచించారు.అశేష పోరాటాలు త్యాగాలకు త్యాగాల గణనీయమైన చరిత్ర గల భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆవిర్భవించి డిసెంబర్ 25 నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకోనున్నదని,100 సంవత్సరాల సుదీర్ఘ పోరాటాల చరిత్రలో నిరంతరం కార్మికులు, కర్షకులు,ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ఏజెండాగా ముందుకు సాగుతూ నాటి నుండి నేటి వరకు సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ అనేక ఉద్యమాలు నిర్వహించి ఎన్నో విజయాలు సాధించిన మహోజ్వల పోరాటాల చరిత్ర సిపిఐ కి మాత్రమే ఉన్నదని,అలాంటి సీపీఐ లో పనిచేస్తున్న నాయకులు,కార్యకర్తలు ప్రజలకు మరింత చేరువయ్యేందుకు రాజకీయంగా చైతన్యం కావడానికి, పార్టీ ప్రజా సంఘాలను గ్రామ స్థాయి నుండి మరింత బలోపేతం చేసుకోవడం కోసం ఈ రాజకీయ శిక్షణ శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆ దిశ గా సీపీఐ శ్రేణులు సంసిద్ధం కావాలని చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.ఈ రాజకీయ శిక్షణ శిబిరాలలో కరీంనగర్ సిద్దిపేట రాజన్న సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల జిల్లాల సీపీఐ కార్యదర్శులు మర్రి వెంకటస్వామి,మంద పవన్,గుంటి వేణు,తాండ్ర సదానందం,వెన్న సురేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, గడిపె మల్లేష్ ,గోషిక మోహన్,కసిరెడ్డి మణికంఠ రెడ్డి సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు తోపాటు ఐదు జిల్లాలకు చెందిన గ్రామ శాఖ కార్యదర్శిలు,జిల్లా కౌన్సిల్ సభ్యులు,ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలు నెరవేర్చాలి

**– బిజెపి ఆధ్వర్యంలో కమిషనర్ కు వినతి పత్రం**



**కోరుట్ల జులై 25 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ భూముల పరిరక్షించాలని కోరుతూ బీజేపీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో భాగంగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని, గృహలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 2,500 రూపాయల ఆర్థిక సాయం అందించాలని కోరారు. పాత పెన్షన్లు 2,000 పెన్షన్ వచ్చే వారికి 4,000 పెన్షన్ ఇవ్వాలని, గృహ జ్యోతి పథకం రేషన్ కార్డు లేని ప్రతి ఒక్క కుటుంబానికి అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు వెంటనే నాలుగు వేల నిరుద్యోగ భృతి చెల్లించాలని, అర్హులందరికీ బీడీ, వృదాప్య, వితంతు, దివ్యాంగులకు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. కళ్యాణ లక్ష్మీ పథకంలో భాగంగా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అందించాలని, మహిళలకు స్కూటీలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కోరుట్ల పట్టణానికి చెందిన దేవదాయ శాఖ భూములు, ప్రభుత్వ భూములను కబ్జాలకు గురి అవుతున్న భూములను కాపాడాలని కోరారు. మున్సిపల్ కి సంబంధించిన 10% భూములను గుర్తించి అక్కడ బోర్డులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. కుమ్మరి కుంట, లక్ష్మణ కుంట, చిలుక చెరువు, తాళ్ళ చెరువు కబ్జాలకు గురి కాకుండా వాటి హద్దులు నిర్మించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే త్వరలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆర్డిఓ, తహసిల్దార్, మున్సిపల్ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, పార్లమెంట్ కో కన్వీనర్ నీలి గాయత్రి, మహిళా మోర్చ ఉపాధ్యక్షురాలు మడవేని స్వప్న, మహిళ నాయకులు చెట్టిపెల్లి మమత, గడ్డం సంధ్య, చిట్యాల లత, అధికార ప్రతినిధిలు పీసరి నర్సయ్య, తిరుమల వాసు, కస్తూరి లక్ష్మి నారాయణ, సుధవేణి మహేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మడవేని నరేష్, కౌన్సిలర్ పెండెం గణేష్, ప్రధాన కార్యదర్శిలు ఇట్యాల నవీన్, చెట్లపెల్ళి సాగర్, సీనియర్ నాయకులు మాసం ప్రసాద్, జక్కుల జగదీశ్వర్, చిరుమల్ల ధనుంజయ్, రాచమడుగు శ్రీనివాసరావు, పట్టణ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్, కంటం ఉదయ్, అదిపెల్లి మహేష్, వల్లజి నాగేష్, గుద్దేటి రాజేందర్, చెట్పెల్లి ఓం ప్రకాష్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కలల సాయి చందు, ఓబీసీ మోర్చ ఉరుమడ్ల చరణ్, తునికి భాస్కర్, ఆకుల రంజిత్, బెజ్జారపు ఆంజనేయులు, పిసరి అనిల్, గిన్నెల అశోక్, తులసి కృష్ణ, సడిగే మహేష్, బెక్కమ్ అశోక్, దమ్మ సంతోష్, ఆర్మూర్ వినోద్, తహేర్, యాద గౌడ్, చాంద్ పాషా, గోపాల్, దుర్గ ప్రసాద్, గోనెల రాజశేఖర్, గుగ్గిల అశోక్, గుండెటి సాయి, సంకు రమేష్, బీజేపీ, బిజేవైయం నాయకులు పాల్గొన్నారు.

## కేంద్రం వంచించగా రాష్ట్రం కరుణించింది

**ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ**



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం జరుగగా, రాష్ట్ర బడ్జెట్ వల్ల తెలంగాణ ప్రజలకు న్యాయం చేకూరిందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ పై ఆయన వ్యాఖ్యానిస్తూ కేంద్ర బడ్జెట్ నిరాశపర్చగా, రాష్ట్ర బడ్జెట్ సంతోషం కలిగించదన్నారు. అన్నివర్గాల ప్రజల ప్రజలను సంతృప్తి కలిగించేలా ఉందని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయం, విద్య, మహిళా, మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేయడం రేవంత్ రెడ్డి సర్కార్ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ బడ్జెట్ పేద ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా ఉందని ఆయన కొనియాడారు. హార్టికల్చర్ కోసం ఈ బడ్జెట్లో రూ.737 కోట్లు కేటాయింపు, నకిలీ విత్తనాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవడమే కాకుండా నాణ్యమైన విత్తనాలను అందించేందుకు అవసరమైన చర్యలకు పూనుకోవడం ద్వారా ప్రభుత్వం రైతులకు మేలు చేకూర్చనున్నదని ఎమ్మెల్యే సత్యనారాయణ పేర్కొన్నారు. గూడు లేని నిరుపేదలకు సొంతింటి కల సాకారం చేసేలా ఈ బడ్జెట్ రూపకల్పన చేశారని, 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇళ్ల చొప్పున మొత్తం రాష్ట్రంలో 4లక్షల 50 వేల గృహాల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోవడం నిరుపేదలకు వరమని ఆయన పేర్కొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయించాలి

**కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన జువ్వాడి కృష్ణారావు**

**కోరుట్ల జులై 25 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ జిల్లా (డిసిసి )కార్యాలయ నిర్మాణం కోసం జగిత్యాల జిల్లా కేంద్రంలో స్థలం కేటాయించాలని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు గురువారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సత్యప్రసాద్ కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. కోరుట్ల నియోజకవర్గంలో గత పది సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉండి పేరుకుపోయిన సమస్యలు వాటి పరిష్కారం కోసం కలెక్టర్ తో విపులంగా చర్చించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కోసం స్థలాన్ని కేటాయించాల్సిందిగా అప్పటి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయగా ఆ ప్రభుత్వం టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం కోసం స్థలం కేటాయించి, కానీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయించలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, సిరిపురం సత్తయ్య ఉన్నారు.



## వ్యక్తి ప్రాణాలు కాపాడిన సిరిసిల్ల పోలీసులు

**సిరిసిల్ల: జూలై 25(ప్రజా జ్యోతి)**





సిరిసిల్ల పట్టణం శాంతినగర్ కు చెందిన గుంటుక రాజయ్య వయస్సు 81 అనే వ్యక్తి గత మూడు రోజులుగా కనపడక పోయేసరికి తన కుటుంబ సభ్యులు గురువారం ఉదయం డయల్100 కాల్ కి సమాచారం ఇవ్వగా సిరిసిల్ల టౌన్ పోలీసులు ఎస్.ఐ శ్రీనివాస్ , బన్సీలాల్, ఉమాపతి, ఎల్లగౌడ్, రాజేందర్, శ్రీధర్ లు రాజయ్య కోసం వెతుకగా సిరిసిల్ల పట్టణ పరిధిలోని వంశీ కృష్ణ కాలనిలో వర్షపు నీటిలో స్పృహ తప్పిపోయి పడి ఉండగా వెంటనే 108 కాల్ చేసి అంబులెన్స్ పిలిపించి పట్టణ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వారి కుటుంబ సభ్యులకు వద్ద కు చేర్చారు.

## విద్యారంగానికి బడ్జెట్లో తగిన నిధులు కేటాయించకపోవడం విచారకరం

**వి.రాజిరెడ్డి డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో :** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత తీవ్ర నిర్లక్షానికి గురైన విద్యారంగం,నూతన కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నైనా అభివృద్ధి చెందుతుందని అనుకుంటే బడ్జెట్ లో కేవలం 7.31శాతం నిధులు కేటాయించడం తీవ్ర నిరాశను కలిగించిందని డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.రాజిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా మేధావులు,విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలు రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 20%తగ్గకుండా నిధులు కేటాయించాలని పదే పదే కోరుతున్నప్పటికీ అట్టి విజ్ఞప్తిని పట్టించుకోలేదన్నారు. మరోవైపు ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలలు పేరుతో పాఠశాలలో భౌతిక వసతులు పెంచుతామని చెబుతూ అరకొర నిధులు విడుదల చేసి అసంపూర్తిగా చేయడం, పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించక పోవడం, ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన పిఆర్సీ,డిఏ లకు కూడా బడ్జెట్ కేటాయింపులు చేసినట్లుగా లేదని అన్నారు. తగినన్ని నిధులు కేటాయించకుండా ప్రజల బిడ్డలందరికీ నాణ్యమైన సమానమైన విద్య అందించడం సాధ్యం కాదు అన్న విషయం పాలకులకు తెలియంది కాదు. అయినను దశాబ్దాలుగా విద్యారంగానికి జరుగుతున్న అన్యాయాన్ని పట్టించుకోక పోవడం ద్వారా పేదలకు,బలహీనవర్గాలకు ఉద్దేశ్య పూర్వకంగా అన్యాయం చేసినట్లే అన్నారు. గత పాలకుల వలెనే ఈ ప్రభుత్వం కూడా విద్యా రంగానికి అరకొర నిధులు కేటాయించి అదే దారిలో వెళ్లడం విచారకరమన్నారు.

# గార్డియన్ స్కూల్ లో ఘనంగా బోనాల వేడుకలు

- ఆటపాటలతో పిల్లల
- సంస్కృతి సాంప్రదాయాల పై పిల్లలకు అవగాహన
- గార్డియన్ స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకూస్

**జమ్మికుంట,జూలై25( ప్రజా జ్యోతి):**



జమ్మికుంట మున్సిపల్ పరిధి లోని కొత్తపల్లిలో సాహితి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గార్డియాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో గురువారం బోనాల పండుగ నిర్వహించారు... దీనిలో భాగంగా మహంకాళి అమ్మవారి చిత్రపటానికి పూలు పండ్లు సమర్పించి, మట్టి పాత్రలతో బోనం తయారుచేసి నైవేద్యాన్ని సమర్పించారు. విద్యార్థుల చే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను పిల్లలకు తెలియపరచడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలకు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను తెలియపరచి రానున్న రోజుల్లో సాంప్రదాయాలను కాపాడే రకంగా విద్యార్థి దశ నుండే వారికి అలవర్చాలని చదువుతోపాటు సంస్కృతి క్రమశిక్షణ సాంప్రదాయాలు చిన్నప్పటి నుండే నేర్పించడమే మా ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ జనరంజక బడ్జెట్, అన్ని వర్గాలకు తగిన ప్రాధాన్యత ఇచ్చారు

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గురువారం సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ జనరంజకంగా ఉందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. స్త్రీశిశు సంక్షేమం,ఎస్,ఎస్టీ మైనారిటీలతో పాటు బిసిల సంక్షేమానికి పెద్ద పీట వేశారని వ్యవసాయరంగంతో పాటు గ్రామీణాభివృద్ధికి ఎక్కువ నిధులు కేటాయించారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. గృహజ్యోతి మరియు గ్యాస్ సబ్సిడీకి నిధులు కేటాయించారని అన్ని వర్గాలను ఆదుకోవడమే లక్ష్యంగా బడ్జెట్ ఉందని నరేందర్ రెడ్డి అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు ఈ బడ్జెట్ నిదర్శనం అని నరేందర్ రెడ్డి అన్నారు.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి





**సీనియర్ జడ్జ్ రాధిక జస్వాల్**

**తంగళ్ళపల్లి జూలై 25 (ప్రజా జ్యోతి):** విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ జడ్జ్ రాధిక జస్వాల్ అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మిషన్ శక్తి 100 రోజుల స్పెషల్ సంయుక్త అవగాహన కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలోని గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ జడ్జ్ రాధిక జస్వాల్ మాట్లాడుతూ విద్యార్థులు నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, భవిష్యత్తు ప్రణాళిక సూచనలు, హెల్ప్ లైన్ నెంబర్లు తెలిపామన్నారు. కౌమార దశలో వస్తున్నటువంటి మార్పులని అర్థం చేసుకుంటూ వాటికనుగుణంగా వాళ్ళ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సరైన నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజ్యం, మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ రోజా మాట్లాడారు.. బాల్యవివాహాలు, బాల కార్మికులు, బాలికల మీద అఘాయిత్యాలు, లైంగిక వేధింపులు వంటివి జరిగినప్పుడు ధైర్యంగా ముందుకు వచ్చి చెప్పాలని, 1098 టోల్ ఫ్రీ నెంబర్స్ ని సంప్రదిస్తే సంబంధించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచడంతోపాటు తగిన సహాయాన్ని వెంటనే అందించడం జరుగుతుందని తెలియజేశారు. సేఫ్ టచ్ అండ్ అన్ సేఫ్ టచ్ మల్లాసి సంక్షేమ శాఖ ద్వారా అందిస్తున్నటువంటి సేవలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పద్మ, %ఖుూూా%, డిహబ్, సఖి, బాల రక్ష భవన్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్ ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్**



**సిరిసిల్ల: జూలై 25 (ప్రజా జ్యోతి):** జిల్లాలో మూల మలుపుల వద్ద, రోడ్డు ప్రమాదాలు జరుగు ప్రదేశాల్లో సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు ప్రతి పోలీస్ సస్టేషన్ల పరిధిలో ప్రజల సురక్షిత ప్రయాణానికి ప్రధాన రహదారులు వెంబడి వాహనాల వేగాన్ని నియంత్రించడానికి రోడ్ల పై మూల మలుపుల వద్ద తరచు ప్రమాదాలు జరుగు ప్రదేశాలను గుర్తించి భారీ కేడ్స్, రబ్బర్ స్టిప్స్, సైన్ బోర్డ్స్,లను ఏర్పాటు చేశారు. డేంజర్ బోర్డ్స్, రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**జిల్లా విద్యాధికారి రమేష్**




**తంగళ్ళపల్లి జూలై 25 (ప్రజా జ్యోతి) :** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు జిల్లా విద్యాధికారి రమేష్ సూచించారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం లక్ష్మీపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పాఠశాలలో మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించి, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలన్నారు. అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయుల పనితీరుపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు సమయ వేళలు పాటించాలన్నారు. అనంతరం ఉపాధ్యాయ హాజరు పట్టికను పరిశీలించి పాఠశాలలో ఉన్న విద్యార్థుల అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వేణు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.




## కేటీఆర్ కు మహా చండీయాగం ఆహ్వాన పత్రిక అందజేసిన పద్మశాలి సంఘ నాయకులు

**సిరిసిల్ల: జులై 25 (ప్రజా జ్యోతి)**



శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయం సిరిసిల్ల వారి ఆధ్వర్యంలో జులై 28 నుండి 31 వరకు పద్మశాలి వస్త్ర పరిశ్రమలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం నివారణ కోసం నిర్వహించనున్న మహా చండీయాగంలో పాల్గొనవలసిందిగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కేటీఆర్ కు ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించిన పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీ గోలి వెంకటరమణ, ఉపాధ్యక్షుడు డాక్టర్ గాజుల బాలయ్య, మోర రవి, ప్రధాన కార్యదర్శి మండల సత్యం, పద్మశాలి కళ్యాణ భవనం అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాస్, కౌన్సిలర్ దార్నం అరుణ లక్ష్మీనారాయణ, పద్మశాలి కుల బాంధవులు జిందం చక్రపాణి, బొల్లి రామ్మోహన్, గాజుల నారాయణ, ఏనుగుల ఎల్లయ్య, సామల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# గంజాయి కేసులో వ్యక్తి అరెస్ట్

**100 గ్రాముల గంజాయి స్వాధీనం..**

**ఎస్సై ఆంజనేయులు తో వివరాలు వెల్లడించిన సిఐ వెంకటేశ్వర్లు..**

**సిరిసిల్ల: జులై 25 (ప్రజా జ్యోతి) :** గంజాయి కేసులో వ్యక్తి ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట పోలీస్ స్టేషన్లో ఎస్సై ఆంజనేయులు తో కలిసి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ. కొనరావుపేట్ మండలం సుద్దాల గ్రామానికి చెందిన వడ్లూరి వెంకటేష్ అనే వ్యక్తి గంజాయి త్రాగడానికి అలవాటు పడి జగిత్యాల జిల్లా కోడీమ్యాల మండలం తిప్పాయిపల్లి, భీమ్గల్ ప్రాంతాల్లో గుర్తు తెలియని వ్యక్తుల వద్ద గంజాయి కొనుగోలు చేసి అట్టి గంజాయి తాగావా మిగిలిన గంజాయి గంజాయి కి అలవాటు పడిన వారికి అమ్ముతుండే వాడు, ఇదే క్రమంలో గురువారం వెంకటేష్ సుద్దాల గ్రామానికి వస్తున్నాడన్న నమ్మదగిన సమాచారం మేరకు సుద్దాల గ్రామ శివారులో వెంకటేష్ ని అదుపులోకి తీసుకొని 100 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని రిమాండ్ కి తరలించడం జరిగిందనీ తెలిపారు. ప్రజలు ఎవరైనా గంజాయి కి సంబంధించిన సమాచారం ఉంటే డయల్100 లేదా టాస్క్ఫోర్స్ సి.ఐ ఫోన్ నెంబర్ 87126 56392 కి సమాచారం అందించగలరని,యువత డ్రగ్స్ భారిన పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని,జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి అక్రమ గంజాయి రవాణాపై జిల్లాలో ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపడం జరుగుతుందన్నారు.



